31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 11 అక్టోబర్ 2025 పేజీలు : 8

## ఐక్యరాజ్యసమితిలో గళమెత్తిన ఎంపీ వంశీకృష్ణ




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 10 :** ఐక్యరాజ్యసమితి వేదికపై భారత్ తరపున పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ గడమెత్తారు.ప్రపంచ దేశాలన్నీ కలిసి అభివృద్ధి చెందాలన్నదే భారతదేశం ఆశయం అని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ అన్నారు. న్యూయార్క్‌లో జరుగుతున్న ఐక్యరాజ్యసమితి (యు ఎన్) రెండో కమిటీలోని మ్యాక్రో ఎకనామిక్ పాలసీ ప్రశ్నలు మరియు ఫైనాన్సింగ్ ఫర్ డెవలప్‌మెంట్ పై సాధారణ చర్చలో ఆయన భారతదేశం తరపున ప్రసంగించారు.ఎంపీ వంశీ కృష్ణ మాట్లాడుతూ "ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం సంక్షోభ దశలో ఉంది. వృద్ధి మందగించింది. ఇలాంటి సమయంలో ప్రపంచ వాణిజ్యం సమ్మిళిత వృద్ధికి ఇంజిన్‌లా పనిచేయాలి. న్యాయమైన, పారదర్శకమైన, సమగ్ర వాణిజ్య వ్యవస్థకే భారత్ ఎప్పుడూ మద్దతు ఇస్తుంది" అని పేర్కొన్నారు.అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలు అవసరమని, అభివృద్ధి చెందుతున్న దేశాల గొంతుక ప్రపంచ వేదికలపై వినిపించాలన్నది భారతదేశం అభిప్రాయం అని తెలిపారు. ప్రపంచ వాణిజ్య సంస్థ ( డబ్ల్యూటీవో) ఆధ్వర్యంలో ఉన్న అంతర్జాతీయ వ్యాపార నియమాలకు దేశాలన్నీ 2లో

## మెటాఫండ్ ప్రో కేసులో నిందితుల అరెస్టు

◆ **వివరాలు వెల్లడించిన జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 10 :** మెటాఫండ్ పేరిట క్రిప్టో మోసాలకు పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు.శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగిత్యాల పట్టణానికి చెందిన కస్తూరి రాకేష్ కుమార్, కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, వీరబత్తిని రాజులు మెటా ఫండ్ ప్రో అనే యాప్ తయారు చేసి ఒక లక్ష రూపాయాలు పెట్టుబడి పెడితే రూ.3లక్షలు వస్తాయని, ఎంత ఎక్కువ మందిని జాయిన్ చేయిస్తే అంత ఎక్కువగా డబ్బులు వస్తాయని, విదేశీ యాత్రలు ఉచితంగా చేయవచ్చని గొలుసుకట్టు వ్యాపారం చేసి ప్రజలను నమ్మించి మోసం చేశారన్నారు.నిందితులు ముగ్గురు కొడిమ్యాలకు చెందిన ముగ్గురి నుండి రూ.20లక్షలు వసూలు చేసి వారికి మూడింతల లాభం వస్తుందని, గోవా, సింగపూర్, దుబాయి వంటి దేశాలకు ఉచితంగా టూర్లకు పంపిస్తామని ఆశ చూపి మోసం చేశారని, మెటా ఫండ్ ప్రో అనే యాప్ను మూసి వేశారని, ఈ యాప్లో పెట్టుబడి పెట్టిన అనే మంది బాధితులు నష్టపోయారన్నారు. కొడిమ్యాలకు చెందిన ఓ బాధితురాలి ఫిర్యాదు మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి ఏ2 సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, ఎ3 రాజులను అక్టోబర్ 8న అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చామన్నారు. ఏ1గా ఉన్న కస్తూరి రాకేష్ కుమార్ను శుక్రవారం అరెస్టు చేసి రిమాండుకు తరలించామని వెల్లడించారు. రాకేష్ కుమార్ వద్ద నుండి ఓ ల్యాప్ టాప్, రూ. 1 లక్ష నగదు, బ్యాంకు పాస్ బుక్కులు, ఏటిఎం కార్డులు, క్రెడిట్ కార్డులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ప్రజలు ఎవరు కూడా గొలుసుకట్టు వ్యాపారం పేరుతో క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పీ కఘుచందర్, మల్యాల సీఐ నీలం రవి, కొడిమ్యాల ఎస్ఐ సందీప్ తదితరులు పాల్గొన్నారు.




## క్రిప్టో దందా

# పేర్లు మారుతున్నాయి

**-మోసం మాత్రం అలాగే..!**

**-యుబిట్ సంగతి ఏంటి...?**




**జగిత్యాల ప్రతినిధి: జగిత్యాలలో క్రిప్టో మాఫియా ముఠా ఆగడం లేదు. పోలీసుల అరెస్టులు, ప్రభుత్వ అవగాహన కార్యక్రమాలు, మీడియా హెచ్చరికలు అన్నీ జరిగిపోయినా ఈ కేటుగాళ్ల వ్యూహాలకు మాత్రం అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. తాజాగా యం యం యం సి పేరుతో మరో కొత్త కంపెనీ రంగప్రవేశం చేసింది. "ఐదు కోట్ల టార్గెట్ పూర్తి చేస్తే లండన్ టూర్" అనే కొత్త లాలిపాప్ చూపిస్తూ పెట్టుబడులు వసూలు చేస్తోంది. ముఖ్యంగా జగిత్యాలలోనే ఈ యం ఎల్ యం దందా పట్టు బలంగా ఉంది. పదుల సంఖ్యలో లీడర్లు లండన్ పర్యటనకు ఎలిజిబుల్ అయ్యారని వెలుగులోకి వచ్చింది. పెట్టుబడులను వసూలు చేసే మోసపూరిత పద్ధతులు విన్నవారికి షాక్ ఇస్తాయి.**

**2022 నవంబర్ - ప్రారంభమైన మోసం..**

ఈ క్రిప్టో మోసాల చరిత్ర 2022 నవంబర్‌లో మొదలైంది. మొదట యూనిటీ మెటా టోకెన్ (యు. యం. టి) పేరిట మొదలై, లక్ష్యం చేరాక వెంటనే యూనిటీ మేటర్ క్లోజ్ అయింది.. యుబిట్ అనే పేరుతో తిరిగి బిజినెస్ ప్రారంభించారు. ఆ తర్వాత యూవిసి, యూవిసి %ఇ% అనే కొత్త పేర్లు తెచ్చారు.

ఈ దందాలో పెట్టుబడులు తెచ్చినవారికి ర్యాంకులు, స్టార్ అచీవ్‌మెంట్లు ఇచ్చే స్టైల్ కొనసాగింది. "సెవెన్ స్టార్" కావాలంటే కనీసం లిలి5000 మందిని ఒప్పించి 30 కోట్లు పెట్టుబడి చేయించాలి." దేశం మొత్తం మీద ఏడాదిలో 50 మంది సెవెన్ స్టార్ అచీవర్స్ అయితే%ొ% వారిలో 15 మందికి పైగా ఒక్క జగిత్యాలలో నుంచే ఉండటం ప్రత్యేకం. ఇంకా 5 స్టార్స్, 4 స్టార్స్, 3 స్టార్స్ అనేక మంది..సెవెన్ స్టార్ అయ్యేవారికి దుబాయ్‌లో విల్లాలు, లగ్జరీ కార్లు బహుమతిగా ఇచ్చారు. ఇది చూసి మరింత మంది బలహీనపడుతూ పెట్టుబడులు పెట్టారు.

**మూసే దుకాణాలు - కొత్త పేర్లతో రీ-ఎంట్రీ..**

యుబిట్ మూతపడగానే యూవిసి పేరుతో కొత్త బిజినెస్. తర్వాత ఎన్ ఎఫ్ టి పేరుతో బెంగళూరులో చందనం మొక్కలు నాటుతున్నామంటూ ఒక్కొక్కరినుంచి 300 డాలర్లు (?27,000) 10,000 మందికి పైగానే వసూలు చేశారు. కొన్ని నెలల్లోనే అది కూడా మూసేశారు. -2లో

## పోషకాహారంతోనే ఆరోగ్యం

**-"శుక్రవారం సభ"లో కలెక్టర్ పమేలా సత్పతి**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 10 :** మనం పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. పోషణ మాసంలో భాగంగా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోతిరాంపూర్ హై స్కూలులో శుక్రవారం సభ, విద్యార్థులతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు.దీనికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోషకాహారం పై అవగాహన పెంచుకొని వంట చేయాలని మహిళలకు సూచించారు. మనం తినే ఆహారం ద్వారా అందే పోషకాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.ఈ రోజుల్లో చాలామంది అధిక బరువుతో బాధపడుతుండటానికి ప్రధాన కారణం అధికంగా నూనె,తీపి వినియోగించ డమేనని పేర్కొన్నారు. తక్కువ అన్నం ఎక్కువ కూరలు తీసుకోవాలన్నారు.లింగ వివక్ష చూపకుండా పిల్లలకు ఇంటి పనులు, వంట పనులతో పాటు ఆరోగ్యకర ఆహారం తయారు చేసే(వండే) విధానం నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. పాలిచ్చే తల్లులు తప్పని సరిగా ఐరన్ కాల్షియం, మాత్రలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఐరన్, కాల్షియం మాత్రలు ఉచితంగా ఇస్తారని30 ఏళ్లు దాటిన మహిళలు ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లివైద్య పరీక్షలు చేయించుకుంటూ అవసరమైన మాత్రలు తీసుకోవాలని సూచించారు. అంతకు ముందు ఫుడ్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థులు ఆకు కూరలు, కూరగాయలతో తయారు చేసిన ఆహార పదార్థాల ప్రదర్శనను 2లో

## పదవి విరమణ పొందిన హెూంగార్డుకు ఆత్మీయ వీడ్కోలు




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 10 :** పోలీస్‌శాఖలో గత 40 ఏళ్లుగా హెూంగార్డుగా విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందుతున్న హెూంగార్డు అంజయ్యను శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ శాలువా,జ్ఞాపికతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ పదవి విరమణ అనంతరం కుటుంబసభ్యులతో ఆనందంగా భావిజీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు.ఎలాంటి సమస్యల వచ్చినా తనను సంప్రదించవచ్చున్నారు.ఆర్ఎస్ఐ సైదులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన స్వాగతోత్సవ వేడుకలు




**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 10 :** జగిత్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ అండ్ సిజి కళావాల బీఎస్సీ విభాగం విద్యార్థుల స్వాగతోత్సవ వేడుకలు శుక్రవారం పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లోలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పచుకొని సమయపాలన పాటిస్తూ క్రమశిక్షణతో కూడిన నిబద్ధతను ప్రదర్శిస్తే ఎలాంటి లక్ష్యాలను అయినా సాధించవచ్చున్నారు. అనంతరం ఉత్తను ఫలితాలు సాధించి విద్యార్థులకు బహుమతులను అందించారు.విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతి ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## నిందితునికి ఎనిమిదేళ్ల జైలు శిక్ష

**చురకలు విలేకరి, జగిత్యాల,అక్టోబర్ 10 :** జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గుంటే భానుకు నిజామాబాద్ జిల్లా రెంజేర్ల మండలం వీరన్నగుట్ట గ్రామానికి చెందిన ర్యాపని చెన్నయ్య కుమార్తె గుంబే పావనితో వివాహం అయింది. వివాహం జరిగిన కొంత కాలం తర్వాత రూ.20వేల అదనపు కట్నం తీసుకరావాలని పావనిని భాను వేధించేవాడు. తన భర్త వేధింపుల తాళ్లలేక పావని 2019 మే 3న లక్ష్మీపూర్ లోని తమ ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా, పావనిని ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మృతి చెందింది. మృతురాలి తండ్రి క్యాసని చెన్నయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడైన గుంటే భానును అరెస్టు చేసి కోర్టు హాజరుపర్చగా, నిందితునిపై నేరం రుజువు కావడంతో శుక్రవారం జిల్లా న్యాయమూర్తి సి.రత్న పద్మావతి నిందితునికి ఎనిమిదేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడడంలో కృషి చేసిన విచారణాధికారులు డిఎస్పీలు ఎం. వెంకటరమణ, పి.వెంకటరమణ, ఎస్ఐ సతీష్, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ నరేష్, సిఎంఎస్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## మెడిసిన్ సీట్ సాధించిన విద్యార్థికి సన్మానం




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, అక్టోబర్ 10 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లె కు చెందిన ఆదర్శ పాఠశాల పూర్వ విద్యార్థి జక్కుల సాగర్ నీట్ పరీక్షలో 2600 ర్యాంక్ సాధించి మహబూబాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ లో సీట్ సాధించడంతో శుక్రవారం కుమ్మరిపల్లె మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ ఆధ్వ ర్యంలో పాఠశాల సిబ్బంది శాలువాతో సన్మానించి అభినందించారు. తమ పాఠశాలలో 6 నుండి 10 వ తరగతి వరకు చదువుకొని మేడసిన్ సీట్ సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# క్రిప్టో దందా -పేర్లు మారుతున్నాయి

**మొదటి పేజీ తరువాయి...**ఇప్పుడు మళ్లీ యం, యం, యం, సి పేరుతో మరో కొత్త బిజినెస్. ఇందులో లండన్ పర్యటన అనే స్కీమ్ పెట్టి పెట్టుబడులు వసూలు చేస్తున్నారు. ఈ స్కీంలో కూడా జగిత్యాల లీడర్లే ముందుండటం ఆందోళన కలిగిస్తోంది..

లాభం పొందేవారు కొద్దిమంది,
**నష్టపోయేవారు వేలల్లో..!**

2023 నుండి ఇప్పటివరకు 20కి పైగా విదేశీ పర్యటనలు, లగ్జరీ కార్లు, దుబాయ్ విల్లాలు పొందిన వారు పదుల సంఖ్యలో ఉన్నారు. కానీ నష్టపోయిన వారి సంఖ్య మాత్రం వేలల్లో ఉంది. చాలా కుటుంబాలు అప్పుల బారిన పడ్డాయి. కొందరికి సామాజిక అవమానం, కొందరికి ప్రాణ నష్టం కూడా సంభవించిన కేసులు బయటపడ్డాయి.

**ముఠా వెనుక 'మాస్టర్ బ్రెయిన్'**

ఈ మొత్తం నెట్‌వర్క్ వెనుక ఉన్నది జార?ండ్‌కు చెందిన బ్రిడ్జ్ మోహన్ సింగ్. ఇండియాలో ఇవన్నీ ఇల్లీగల్ కావటంతో, దుబాయ్ కేంద్రంగా ఈ వ్యాపారాన్ని నడుపుతున్నాడు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఈ మోసానికి బలైన బాధితులు ఉన్నారు.జగిత్యాల జిల్లాలో సంచలనం రేపిన మెట ఫండ్ క్రిప్టో మోసం కేసు కొత్త మలుపు తిరిగింది.పోలీసులు చిన్నస్థాయి ఏజెంట్లను మాత్రమే పట్టుకోవడం, కానీ అసలు మాస్టర్ బ్రెయిన్ మాత్రం ఇంకా బయటే తిరుగుతున్నాడన్న ఆరోపణలు రావడం పోలీసులు కీలక వ్యక్తి ని అరెస్ట్ చేయడం జరిగింది.

**గోవా ట్రిప్ ఆఫర్ నుంచి మోసం వరకు.!**

గత సంవత్సరం ఏప్రిల్‌లో "భాస్కర్" అనే వ్యక్తి ద్వారా మెట ఫండ్ కంపెనీ జగిత్యాలకు ప్రవేశించింది. జిల్లా కేంద్రానికి చెందిన ఫోటోగ్రాఫర్గా పని చేసే కస్తూరి రాకేష్ ఈ కంపెనీకి స్థానిక లింక్‌గా మారాడు.తన పరిచయాల ద్వారా ప్రముఖులు, వైద్యులు, వ్యాపారవేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులు వంటి పలువురిని ఈ స్కీమ్‌లోకి లాగాడు.

"కేవలం ?90 వేల పెట్టుబడి పెడితే గోవా ట్రిప్!" "?4.50 లక్షలు కడితే సింగపూర్ టూర్!"

అని ఆకర్షణీయమైన ఆఫర్లతో నమ్మబలికారు.తరువాత "పెట్టిన డబ్బు మూడు రెట్లు వస్తుంది" అని చెప్పి, చాలామంది అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారు.అయితే చివరికి మూడు రెట్లు కాదు ఒక్క రూపాయి కూడా తిరిగి రాలేదు..!

**యం. ఎఫ్. పి కాయిన్స్‌తో రెండో దఫా మోసం.!**

కంపెనీ నష్టాల్లో ఉందని చెప్పి పెట్టుబడిదారులకు యం ఎఫ్ పి కాయిన్స్ ఇస్తామని ప్రకటించింది. "ఈ కాయిన్స్‌ను కాయిన్‌స్టోర్ ఎక్స్ఛేంజ్లో అమ్ముకోవచ్చు" అని చెప్పి మరొకసారి నమ్మించారు.

కానీ ఆ కాయిన్స్‌కు విలువ లేకపోవడంతో బాధితులు మరోసారి మోసపోయారు.ప్రముఖులు బాధితులే కానీ మౌనం వహించారు..!ఈ మోసంలో పెట్టుబడులు పెట్టిన వారిలో పలువురు ప్రభుత్వ ఉద్యోగులు, వైద్యులు, వ్యాపారవేత్తలు ఉండటంతో,వారిలో చాలా మంది బహిరంగంగా ఫిర్యాదు చేయకుండా మౌనం వహించారు.అయితే, కొడిమ్యాల గ్రామానికి చెందిన వసంత అనే మహిళ ధైర్యంగా ఫిర్యాదు చేయడంతో,పోలీసులు తిరుపతి రెడ్డి, రాజులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం కస్తూరి రాకేష్ ను అరెస్ట్ చేయడం జరిగింది.

**మాస్టర్ బ్రెయిన్ వరాల లోకేష్!**

ఇన్వెస్టిగేషన్‌లో షాకింగ్ వివరాలు బయటపడ్డాయి. మెట ఫండ్ కంపెనీ స్థాపకుడు వరాల లోకేష్, హైదరాబాద్‌కు చెందిన ఈ వ్యక్తి కరీంనగర్ వ్యాపారులతో చేతులు కలిపి వ్యాపారం మొదలుపెట్టాడు. తన ప్రాపర్టీలను మోర్టేజ్ చేశానని చెప్పి నమ్మకాన్ని పొందాడు.

కరీంనగర్ నుంచి జగిత్యాల వరకు పెట్టుబడులు సేకరించి, కోట్ల రూపాయలతో ఇప్పటికే పరారీలో ఉన్నాడని సమాచారం.

**బాధితుల డిమాండ్ పెద్ద చేపలపై చర్యలు తీసుకోండి..!**

పోలీసులు చిన్న ఏజెంట్లను అరెస్ట్ చేసినా, అసలు మోసగాళ్లు, ప్లాన్ వేసిన కీలక వ్యక్తులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

"మమ్మల్ని నమ్మించి మోసం చేశారు. మా కష్టార్జిత డబ్బు గాల్లో కలిసిపోయింది,"అని ఒక బాధితుడు వాపోయాడు.

**ఇంకా ఎవరెవరికి తాకుతుందో..?**

మెట ఫండ్ మోసం కేసు విచారణ కొనసాగుతోంది. అసలు తిమింగలం ఎవరో బయటపడతాడా..? లేదా ఈ కేసు కూడా ఇతర క్రిప్టో మోసాల్లా మాయమవుతుందా..? అన్న ప్రశ్నలు ఇప్పుడు జగిత్యాల జిల్లా అంతా చర్చనీయాంశంగా మారాయి. యుబిట్ లో జిల్లా నుండి పది మందికి పైగా సేవన్ స్టార్లు వందల కోట్లు డిపాజిట్లు సేకరించి కొన్ని వేల సంఖ్య లో డిపాజిటర్లను ఆర్థికంగా ముంచిన వారి పై ఎలాంటి చర్యలు తీసుకొంటారో అని డిపాజిటర్లు ఎదురు కస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం ఇంకా గట్టి చర్యలు తీసుకోకపోతే ఈ యం ఎల్ యం క్రిప్టో దందా ఇంకా ఎన్ని పేర్లతో తిరిగి వస్తుందో చెప్పలేం.

### బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

## రెడ్డి జాగృతి దిష్టిబొమ్మ దగ్ధం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 10 :** హైకోర్టు బీసీ రిజర్వేషన్లపై స్టే విధించడంపై బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ చౌక్‌లో రెడ్డి జాగృతి దిష్టిబొమ్మ రాస్తా రోకో నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ , రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పించాలని తీర్మానం అసెంబ్లీలో చేసి గవర్నర్ దగ్గర బిల్లు పంపి జీవో నెంబర్ 9ని రిజర్వేషన్ పెంచుతూ ఇవ్వడం దీనిపై రెడ్డి జాగృతి సంఘం వాళ్లు కోర్టుకు వెళ్లడం దారుణం యావత్ బీసీలను అవమానిం చినట్లే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం కల్పిస్తే ఏ బీసీ సంఘం గానీ ఏ బిసి నాయకుడు గాని కోర్టుకు వెళ్లలేదు 8% లేని వాళ్లకు 10% రిజర్వేషన్లు ఇచ్చినా కూడా బీసీ సంఘాలు ఆందో ళనలు చేయలేదు 52% పైగా ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో కల్పిస్తే రెడ్డి జాగృతి సంగం కక్షతో కోర్టులో కేసు వేసి బీసీల నోట్లో మన్ను కొట్టారు యావత్ బీసీలందరూ ఒకటై మండల కమిషన్ రిజర్వేషన్ల కొరకు ఏ విధంగా అయితే ఉద్యమాలు చేసినారు తిరిగి ఈరోజు అలాంటి ఉద్యమాలు చేయాలని బీసీ సంఘాల పక్షాన కోరుతున్నాం 52 శాతం ఉన్న బీసీలందరూ ఒకటైతే 10శాతం లేని అగ్రవర్ణాలు ఇకముందు ఏ ఎన్నికలలో కూడా గెలవరు బీసీల ఓట్లతో ఎన్నికల లో గెలిచిన అగ్రవర్ణాల వారు బీసీలను అణుగతొక్కుతున్నారు బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు విద్యార్థి సంఘం అధ్యక్షులు నారోజు రాకేష్ చారి,యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల అంజయ్య గౌడ్,మాదాసు సంజీవ్ పాల్గొన్నారు.

## ఐక్యరాజ్యసమితిలో గళమెత్తిన ఎంపీ వంశీకృష్ణ

**మొదటి పేజీ తరువాయి...** కట్టుబడి ఉండాలని ఆయన సూచించారు.అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాతినిధ్యం గ్లోబల్ వ్యాల్యూ చైన్‌లో పెరగాలి, అప్పుల పారదర్శకత మరియు సమర్థవంతమైన నిర్వహణ అత్యవసరం అని ఎంపీ పేర్కొన్నారు."సమ్మిళిత అభివృద్ధి సాధించాలంటే పెట్టుబడులను వేగంగా సమీకరించాలి. అన్ని దేశాలు కలిసికట్టుగా ముందుకు సాగితేనే స్థిరమైన ప్రపంచ అభివృద్ధి సాధ్యం" అని వంశీ కృష్ణ పిలుపునిచ్చారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యం

**మొదటి పేజీ తరువాయి...**పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఆహార పదార్థా ల ప్రయోజనాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నేను సైతం ఎన్జీవో ఆధ్వర్యంలో ఫెస్టివల్ లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందించారు.అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.

**ఆకట్టుకున్న హెచ్ఎం పాట**

కలెక్టర్ పాలనను, జిల్లాలో ప్రవేశపెట్టిన కార్యక్రమాలను వివరిస్తూ పాఠశాల హెచ్ఎం ఆలపించిన పాట అందర్నీ ఆకట్టుకుంది.కార్యక్రమంలో డీఎంహెచ్వో వెంకటరమణ, సీడీపీఓ సబిత మెప్మా పిడి స్వరూప రాణి, వైద్యాధికారి సనా, ఎన్జీవో ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్,10 :** జగిత్యాల జిల్లా స్థాయి వికలాంగుల నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర వికలాంగుల చైర్మన్ ముత్తినేని వీరయ్య జన్మదిన వేడుకలు రాష్ట్ర జిల్లా వికలాంగుల కుటుంబాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర వికలాంగుల చైర్మన్ ముత్తినేని వీరయ్య కి శుక్రవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ కేంద్రంలోని శ్రీ సాయిబాబా మందిరంలో ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా వికలాంగుల కమిటీ సభ్యులు, తెలంగాణ దివ్యాంగుల పట్టభద్రుల సంఘం (టి డి జి ఏ) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్, మాదాస్ ప్రవీణ్, శ్రీనివాసరావు, చంద్రశేఖర్, మనోజ్, రవి నాయక్, నల్ల సత్యనారాయణ, నసీం, ఎం.డి. ఫిరోజ్ భాయ్, ఇంతియాజ్, రాజేష్, రాజేశ్వర్, ఎర్రం నరసయ్య నిర్వహించారు.

# ప్రతి సభ్యుడు యూనియన్ నిబంధనలకు లోబడి నడుచుకోవాలి

**చురకలు విలేఖరి,జగిత్యాల, అక్టోబర్, 10 :** టియూడబ్ల్యూజే ఐజేయు లో సభ్యత్వం పొందిన ప్రతి సభ్యుడు యూనియన్ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని టియూడబ్ల్యూజే ఐజేయు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కార్యవర్గ సమావేశం శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల జగిత్యాల పట్టణ ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టియూడబ్ల్యూజే ఐజేయులో సభ్యత్వ నమోదు నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామన్నారు.



అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్ట్ కు సభ్యత్వం కల్పిస్తామన్నారు. నవంబర్ 10 లోపు జిల్లాలో సభ్యత్వం పొందిన జర్నలిస్టులందరికీ ఐడి కార్డులు ఇవ్వనున్నట్టు వివరించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ ల ఏర్పాటుకు ప్రతి సభ్యుడు తోడ్పడాలని సూచించారు. ధర్మపురి, కోరుట్ల పట్టణాల్లోని ప్రెస్ క్లబ్ ల సమస్యలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్ళామని, వారి ఆదేశాల మేరకు స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లా ఉప కమిటీలను త్వరలోనే ఎన్నుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన లోక రమణా రెడ్డిని జిల్లా ఉపాధ్యక్షునిగా నియమిస్తూ కమిటీ తీర్మాణించింది. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణాచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగుల గోపాల చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్, కోరేపు రాజ్ కుమార్, చింత నరేష్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వైఫల్యం పాలవుతుంది

**-బీసీ వర్గాలను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేస్తుంది**

**-జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 10 :** కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వైఫల్యం పాలవుతుందని, బీసీ వర్గాలను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేస్తుందని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం జిఓ 9ని జారీ చేసిందని, జివి 9ను హైకోర్టు రద్దు చేయడంతో రాష్ట్రం బిసిలు తీవ్ర నిరాశకు లోనయ్యారన్నారు. జివో రద్దు కాంగ్రెస్ ప్రభుత్వ చట్టపరమైన నిర్లక్ష్యానికి, పరిపాలనా వైఫల్యానికి నిదర్శమన్నారు. హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలపై స్టే విధించడం కూడా ప్రభుత్వ నిర్లక్ష్యానికి సాక్ష్యమన్నారు. అమలుకు సాధ్యం కాదని హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. బీసీ వర్గాల హక్కులు కోర్టులో నిలబడలేని స్థితి రావడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ హాయంలో బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో గౌరవప్రద స్థానం లభించిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ వీసీల పక్షాన నిలుస్తుందని, బిసిల హక్కుల రక్షించడంలో ముందుంటామన్నారు.

## ఎల్వోసీ అందించిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 10 :** రాయికల్ మండలంలోని కట్కాపూర్ గ్రామానికి చెందిన తోగిటి లత కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స నిమిత్తం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా స్థానిక నాయకులు ఈ విషయాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ సీఎం సహాయనిధి నుండి లత శస్త్రచికిత్స నిమిత్తం రూ.2.50లక్షల ఎల్వోసిని మంజూరు చేయించి శుక్రవారం లత కుటుంబసభ్యులకు అందించారు. ఎల్వోసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ రుమార్కు లత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## క్లాసు రూంలో సర్పాల సంచారం

**చురకలు విలేకరి, మల్లాపూర్, అక్టోబర్ 10 :** క్లాసు రూంలో సర్పాలు సంచారం చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మల్లాపూర్ మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో రెండు పాములు కలకలం రేపాయి. శుక్రవారం రోజువారీగా పాఠశాలకు విద్యార్థులు తరగతులకు హాజరయ్యారు. అయితే మధ్యాహ్నం పిల్లలు భోజనం సమయంలో మూడవ తరగతి గదిలోకి రెండు పాములు కనిపించడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యి బయటకి పరుగులు తీశారు. అక్కడే అంగన్వాడీ అయగా విధులు నిర్వర్తిస్తున్న మహిళా రెండు సర్పాలను కొట్టి చంపారు.అదృష్టవశాత్తు విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు.కాగా పాఠశాల ఆవరణలో చుట్టుపక్కల అపరిశుభ్ర వాతావరణం ఉండటంతో తరచూ పాములు, విషపురుగులు వస్తున్నాయని విద్యార్థులు వాపోతున్నారు.

## తెల్లవారే మద్యంమత్తులో లారీ డ్రైవింగ్



**-ఎడ్ల నాగళ్లతో వెళ్తున్న వాటిని ఢీకొట్టిన లారీ**

**-మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్న ప్రజలు**

**చురకలు విలేకరి చిగురుమామిడి అక్టోబర్ 10 :** తెల్లవారకముందే మద్యం సేవిస్తూ వాహనాలు నడుపుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారు వాహనదారులు.శుక్రవారం ఉదయం కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామంలో నాగడ్లు వేసుకొని ఎద్దులతో వస్తున్న రెడ్డి మల్లేశం అనే కౌలు రైతు ఎద్దులను కరీంనగర్ నుండి హుస్నాబాద్‌కు సిమెంట్ బస్తాలతో వెళుతున్న లారీ వెనుక నుండి వచ్చి ఢీకొట్టింది.ఈ ఘటనలో త్రుటిలో ప్రమాదం తప్పింది. రైతు మల్లేశం చాకచక్యంగా తప్పించుకోవడంతో ఎద్దులకు గాయాలయ్యాయి.లారీ డ్రైవర్ మద్యం మత్తులో లారీ నడుపుతున్నాడని ,చిగురుమామిడి నుండి సుందరగిరి మధ్యలో పలు చోట్ల నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తూ వచ్చినట్లు పలువురు వాహనదారులు తెలిపారు. లారీకి బ్రేకులు సైతం సరిగా లేవని, తాను మద్యం తాగే డ్రైవింగ్ చేస్తున్నట్లు లారీ డ్రైవర్ తెలిపారు.వేరే రైతుకు చెందిన ఎద్దులను విత్తనాలు వేసేందుకు తీసుకెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని కౌలు రైతు మల్లేశం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఒక ఎద్దుకు గాయాలు కాగా పశువైద్యాధికారితో చికిత్స చేస్తున్నట్లు చెప్పారు.సమాచారం అందుకున్న చిగురు మామిడి పోలీసులు లారీ డ్రైవర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మరమ్మత్తుల దృశ్య విద్యుత్ అంతరాయం

**-ఇబ్రహీంపట్నం విద్యుత్ శాఖ ఏఈ సతీష్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (10) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలకేంద్రం లోని విద్యుత్ ఉప కేంద్రం లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఇబ్రహీంపట్నం ఎఇ సతీష్ శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపకేంద్ర మరమ్మతుల్లో భాగంగా రెండవ శనివారం ఉదయం 9:00 గంటల నుండి 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని,విద్యుత్ ఉపకేంద్ర పరిదిలోని రైతులు, విద్యుత్ వినియోగదారులు సహకరించలని ఏ ఈ కోరారు.

## జోర్డాన్ దేశంలో నిర్మల్ వాసుల అగచాట్లు

**స్పందించిన రాష్ట్ర ఎన్ ఆర్ ఐ.అడ్వసారీ కమిటీ మెంబెర్‌స్వదేశ్ పరికిపండ్ల**



**చురకలు విలేఖరి,నిర్మల్, అక్టోబర్ 10 :** ఉపాధి కోసం ఈసిఆర్ దేశాలు వెళ్లాలనుకున్న వారి ఆశ వహులను గురి చూసి అక్కడి తోటల్లో పని కోసం ఫ్రీ వీసా రాగ వాటిని దొరికినకాడికి అమ్ముకొని,బాధితులను పంపిన అందకూర్ సబ్ ఏజెంట్,వారికి అక్కడ రెండు పూటలా ఆహారం మాత్రమే ఇవ్వడం అది సరిపోయినంత ఇవ్వక వండుకొని తినడంతో వచ్చిన డబ్బు సరిపోక,యజమాని వద్ద ఉన్న తమ పాస్పోర్ట్ తీసుకోని మంచి కంపెనీకి వెళ్లి పనిచేసుకుంటాం అనగా జోర్డాన్ దీనర్లు 2000 కట్టాలని చెప్పగా,కనీసం 6 నెలలు అయ్యాక చూద్దాం అనడంతో దిక్కుతోచని స్థితిలో అక్కడే ఉండిపోయారు.ఏడాది గడిచిన వారిని ఇండియా పంపక పొగ సరిపోని వేతనంతో రోజులు గడుపుతున్నారు, తాజాగా తమరిని రాష్ట్ర ప్రభుత్వం ఇంటికి చేర్చాలని సామజిక మాధ్యమాల ద్వారా వేడుకోగా గ్రహించిన ఎన్ఆర్ఐ కమిటీ రాష్ట్ర సభ్యులు కుటుంబాల నుండి వివరాలు నేడు సేకరించి తక్షణమే జి.ఏ.డి. డిపార్ట్మెంట్‌కు సమాచారం అందించి నిర్మల్ జిల్లా కు చెందిన సయ్యద్ మూకీన్ (29) కుంటాల గ్రామం,సోన్ మండలానికి కుచన్‌పల్లికి చెందిన మెట్టు ముత్యం (43)ను ఇంటికి క్షేమంగా తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నారు.

## పిఎస్ఆర్ ముందస్తు జన్మదిన వేడుకలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్,అక్టోబర్ 10 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలం కప్పరావుపేట,రాజారాంపల్లిలో మాజీ ఎంపీపీ,సీనియర్ నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు జన్మదినం పురస్కరించుకొని ఆయన అభిమానులుశుక్రవారం ముందస్తు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపించారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొనుటకు మండలంలో పర్యటించిన పి ఎస్ ఆర్ అభిమానుల మధ్య కేకు కత్తిరించగా స్వీట్లు తిని పించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండ్ర సుదీర్ రావు, నూనె శ్రీనివాస్, జెల్లి శేఖర్, గోలి రత్నాకర్, నక్క లక్ష్మన్,రాందేని కోటయ్య,గోపతి నరేష్, కిరీటి, గంగన్న,తదితర నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 10 :** జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ గ్రామ ముస్లిం మైనార్టీ సంఘ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా అబ్దుల్ రజాక్ మీరా, ఉపాధ్యక్షులుగా సుల్తాన్, కోశాధికారిగా అమీర్,కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# సంప్రదాయ రీతిలో సంకట హర చతుర్థి

**-ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు**



**రామకిష్టయ్య సంగనభట్ల...**

కృష్ణ పక్ష చతుర్థిని సంకష్ట హర చతుర్థి అంటారు.వినాయకుని ఆరాధకులు సంకట వినాయక వ్రతం అనేది అత్యంత ప్రాముఖ్యమైన వ్రతంగా భావిస్తారు.ఆ రోజు అంతా ఉపవాసం వుండి సంకట గణేషపూజ సాయం కాలం జరిపి,చంద్రదర్శనం అయినాక వారి ఉపవాసంకు ముగింపు పలికి ఏదన్నా తింటారు.సంకట చతుర్థి ప్రాముఖ్యత భవిష్య పురాణంలోనూ నరసింహ పురాణంలోనూ చెప్పబడింది. సంకట చతుర్థి మహత్యం శ్రీ కృష్ణుడు యుధిష్టరునికి వివరించాడు.సంకట అంటే కష్టములు,ఇబ్బందులు, సమస్యలను హర అంటే హరించేది అని అర్థం.ఋగ్వేదంలో గణపతి వేదాలు, జ్ఞానములకు,కర్మిష్టులకు,సర్వవ్యాపక భక్తుల ప్రభువని సర్వగణాలకు అధిదేవతని,సర్వాహ్లాదకరుడని, సర్వులకు జ్యేష్టుడని,అధినాయకుడని, ఉత్తమ కీర్తి సంపన్నుడని కీర్తించ బడ్డాడు.గణపత్యధర్వ శీర్షోపనిషత్తులో గణపతి సర్వవ్యాప్తమైన పరబ్రహ్మ స్వరూపమని సృష్టి స్థితి లయములకు కారకుడని, సర్వ కార్యములకు సృష్టికి కర్త హర్త అని ఆనందమయుడని చిన్మయుడని, లంబోదరుడని, శూర్ప కర్ణుడు రక్తం గుడిగా అభివర్ణించారు. అటువంటి గణపతి సంకటాలను దూరం చేసేవాడని సంకట హరుడుగా పూజించడం అనాదిగా వస్తున్నదే. సంకట హరుని పూజించడానికి కృష్ణ పక్ష చతుర్థి ప్రసిద్ధి. సంకట హర చతుర్థి గురించి శ్రీకృష్ణుడు, ధర్మ రాజుకు వివరించినట్లు పురాణ కథనం.

**సంకట హర చతుర్థి ప్రత్యేకత**

కృష్ణ పక్ష చతుర్థి సంకష్టహర, సంకటహర చతుర్థి అంటారు.ఈరోజు దినమంతా ఉపవాస ముండి, సాయంత్రం,నిశి పూజ, చంద్రదర్శనా నంతరం భోజనాలు చేయడం, నిర్దేశిత ఆచారం. ఇలా చేస్తే సకల కష్టాలు, సంకటాలు తొలగిపోయి,సంకట నాశకుడైన విఘ్న నాయకుని కృపకు పాత్రులు, జన్మరాహిత్యం,మోక్షం సిద్ధించి,సప్త జన్మలు అవసరం లేకనే శాశ్వత గణేశ లోక ప్రాప్తి కలుగనున్నట్లు పురాణాలు వివరిస్తున్నాయి. తలపెట్టిన పనులకు విఘ్నాలు కలుగుతూ అశాంతి, మానసిక, శారీరిక రుగ్మతలు, రుణ బాధలు, అనేక కష్టాలు కలుగుతున్నప్పుడు దుష్టగ్రహ పీడన నివారణ కొరకై ప్రతి నెలా సంకష్టహర చవితి నాడు యథాశక్తి విఘ్నేశ్వరుని పూజలు జరపడం సంప్రదాయం. సంకట హర చతుర్థి నాడు కలశ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, మహా గణపతి అధర్వ శీర్ష పూజలు, అభిషేకం , అష్టోత్తర అర్చనలు, నివేదన, హారతి, మంత్రపుష్పం, నీరాజన, తీర్థ ప్రసాద వితరణాది సాంప్రదాయక క్రతువులను నిర్వహించడం,భక్తుల గోత్రనామాదులతో ప్రత్యేక అర్చనలు, గణపతి ఉపనిషత్ యుక్త అభిషేకా దులను నిర్వహించు కోవడం,భక్తులు తమ స్వగృహాల లోనూ గణపతి పూజ లొనరించి రాత్రి చంద్ర దర్శనానంతరం అరగించడం సనాతన సంప్రదాయం. సంకష్ట చతుర్థి నాడు వినాయక వ్రతాచరణ ద్వారా కుజ దోష సమస్యలు తొలగి పోగలవని,సంకటాలన్ని తొలిగి సఫలత లభించగలదని వరం ప్రసాదించారని పురాణాలు స్పష్టం చేస్తున్నాయి.

**ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు**

శుక్ర వారం కృష్ణ పక్ష చతుర్థి సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన అనుబంధ దేవాలయమైన శ్రీరామ లింగేశ్వర ఆలయ సంబంధిత ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి ఉపనిషత్తులతో అబిషేకం హరతి మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు.దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, ట్రస్ట్ బోర్డు అద్యక్షులు జక్కు రవీందర్ , వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ,స్థానిక వేదపండితులు మధు రామ శర్మ,కాకెరి గోపాల్ శర్మ,జనుమంచి రాములుశర్మ,అర్చకులు విశ్వనాథశర్మ బొజ్జ సంతోష్ కుమార్,బొజ్జ రాజ గోపాల్ ద్యావళ్ల సాయికుమార్, దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

### ఇందిరాగాంధీ కోసం రాజ్యాంగాన్ని సవరిస్తారు...

# బీసీల కోసం సవరించరా ?

**-వోడాఫోన్‌కు లబ్ది చేకూర్చిన బీజేపీ... బీసీల రిజర్వేషన్ల పెంపు కోసం రాజ్యాంగాన్ని ఎందుకు సవరించదు ?**

**-కాంగ్రెస్,బీజేపీని ప్రశ్నించిన మాజీ ఎంపీ వినోద్ కుమార్**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 10 :** స్థానిక ఎన్నికలు ,జీవో నెంబర్ 9 పై నిన్న హై కోర్టు స్టే ఇచ్చింది.తెలంగాణ ప్రజలు ఎవ్వరూ ఈ జీవో ను నమ్మలేదు.రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో రిజర్వేషన్లు ఇచ్చినట్టు బీసీ లు నమ్మలేదు.ప్రజలు ఈ జీవో పై ముందే తీర్పు నిచ్చారు.మోసపోవడానికి ప్రజలు సిద్ధంగా ఉంటారని రేవంత్ గతం లోనే చెప్పారు .ఎన్నికలప్పుడు ఆయన మాటలు ప్రజలు నమ్మారు కానీ ఇపుడు నమ్మడం లేదు.దసరా పండగ అపుడే ప్రజలు ఎన్నికలు జరగవని నిర్ణయానికి వచ్చారు.గత ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ ఓడి పోయింది 1 .6 శాతం ఓట్ల తేడాతోనే నిన్న భట్టి విక్రమార్క బీ జే పి ,బీ ఆర్ ఎస్ లను విమర్శిస్తున్నారు.బీజేపీ ని విమర్శిస్తే అర్ధం ఉంది .బీ ఆర్ ఎస్ ను విమర్శించడానికి లేదు.గతం లోనే కేసీఆర్ బీసీ రిజర్వేషన్ల పై అసెంబ్లీ లో బిల్లు ఆమోదింపజేసి కేంద్రానికి పంపారు .కేంద్రం వద్ద అది ఇంకా పెండింగ్‌లో ఉంది.బీ ఆర్ ఎస్ చిత్తశుద్ధిని శంకించడానికి లేదు.కోర్టు తీర్పు ద్వారా ఇందిరాగాంధీ పదవికి ముప్పు వచ్చినపుడు ఏకంగా రాజ్యాంగాన్నే సవరించారు .ఓ వ్యక్తి కోసం కాంగ్రెస్ పార్టీ నాడు రాజ్యాంగాన్ని సవరించింది. స్థానిక ఎన్నికల్లో బీసీ ల రిజర్వేషన్ల పెంపు కుదరదని కృష్ణమూర్తి కేసులో సుప్రీం తీర్పు వచ్చింది.అపుడు అధికారం లో ఉన్న కాంగ్రెస్ ఆ తీర్పుకు వ్యతిరేకంగా రాజ్యాంగ సవరణ ఎందుకు చేయలేదు ?ఇందిరాగాంధీ కోసం రాజ్యాంగాన్ని సవరిస్తారు .బీసీల కోసం సవరించరా ?రాహుల్ గాంధీ మోడీని పార్లమెంటులో కౌగిలించుకుంటారు.బీసీ రిజర్వేషన్ల కోసం రాహుల్ మోడీని ఎందుకు కౌగిలించుకోరు ?రాహుల్ గానీ ఖర్గే గానీ తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం పార్లమెంటు లో ఎందుకు మాట్లాడ లేదు.కాంగ్రెస్ వి మోసపూరిత మాటలే తప్ప చిత్తశుద్ధి లేదు.రాహుల్ మోడీ తలచుకుంటే బీసీ రిజర్వేషన్లు పెరగవా ?ఈ దేశం రాజ్యాంగం మీద నడుస్తుంది తప్ప మరెవరి ఇష్టాయిష్టాల మీద కాదు.వోడాఫోన్ 40 వేల కోట్ల రూపాయల మేర ఇన్కమ్ టాక్స్ కట్టాలని సుప్రీం కోర్టు తీర్పు ఇస్తే కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం చట్టం ద్వారా దాన్ని తిరస్కరించింది.వోడాఫోన్‌కు లబ్ది చేకూర్చిన బీజేపీ బీసీ ల రిజర్వేషన్ల పెంపు కోసం రాజ్యాంగాన్ని ఎందుకు సవరించదు ?ఎన్నో సార్లు తమకు అనుకూలంగా ఉన్న విషయాలపై రాజ్యాంగాన్ని సవరించిన బీజేపీ బీసీ ల కోసం ఎందుకు సవరించదు ?బీసీ కుల గణన పై కూడా సుప్రీం తీర్పు ను దాటవేసేలా పార్లమెంటులో బీజేపీ చట్ట సవరణ తెచ్చింది.బీ ఆర్ ఎస్ హై కోర్టులో ఎందుకు ఇంప్లీడ్ కాలేదని పొన్నం ప్రభాకర్ అంటున్నారు.బీ ఆర్ ఎస్ డ్రామా కంపెనీ కాదు బీసీ లతో రాజకీయాలు చేయడానికి రాహుల్ గాంధీ బీసీ రిజర్వేషన్ల పెంపు పై పార్లమెంటు లో కనీసం ప్రైవేట్ మెంబెర్ బిల్లునైనా పెట్టారా ?తొమ్మిదో షెడ్యూల్ లో చేరిస్తే తప్ప బీసీ లకు రిజర్వేషన్లు పెరగవు ఇప్పటికైనా ఢిల్లీలో కాంగ్రెస్ బీజేపీ లు కలిసి తొమ్మిదో షెడ్యూల్ లో చేర్చడం కోసం ప్రయత్నాలు చేయాలి .బీ ఆర్ ఎస్ సహకరిస్తుంది.డ్రామాలు ఇప్పటికైనా కట్టిపెట్టండి .బీసీ లను మోసం చేయాలనే వైఖరిని కాంగ్రెస్ విడనాడాలి.రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు .మోడీ పై ఒత్తిడి తెచ్చి బీసీ రిజర్వేషన్లు పెంచేలా వారు ఎందుకు కృషి చేయడం లేదు ? తమిళనాడులో బీసీలకు విద్యా ఉద్యోగాల్లో 69 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి తప్ప స్థానిక సంస్థల్లో 50 శాతం మించి లేవు.ఈ ప్రెస్ మీట్ లో బీ ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి సోమా భరత్ కుమార్ ,లీగల్ సెల్ ప్రతినిధి సి .కళ్యాణ్ రావు పాల్గొన్నారు.

## జగిత్యాల బస్టాండ్‌లో విస్తృత తనిఖీలు



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 10 :** జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ లో శుక్రవారం జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పీ.కరుణాకర్ ఆధ్వర్యంలో నార్కోటిక్ డాగ్,బీడీ టీం,పోలీస్ సిబ్బందితో కలిసి జగిత్యాల పట్టణంలో రద్దీగా ఉండే కొత్తబస్టాండ్,పరిసర ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా టౌన్ ఇన్స్పెక్టర్ పీ. కరుణాకర్ మాట్లాడుతూ డ్రగ్స్ బారినపడి యువకులు వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా యువత డ్రగ్స్ వ్యసనానికి గురి కావద్దని, డ్రగ్స్ సరఫరా చేసే వారిపై నిత్యం దృష్టి పెడుతూ పట్టుకొని వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, డీఎస్పీ రఘు చందర్ సూచన మేరకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు.

## నూతన గృహస్థులను అభినందించిన మాజీ మంత్రి కొప్పుల



**చురకలు, విలేఖరి, వెల్గటూర్,అక్టోబర్ 10 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల సురేష్ నిర్మించిన నూతన గృహప్రవేశం కార్యక్రమానికి శుక్రవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై నూతన గృహస్థదంపతులనుశాలువాతో సన్మానించిఅభినందించారు.ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ నాయకులు కృష్ణారెడ్డి,రాంచంద్రంగౌడ్, పత్తిపాక వెంకటేష్, జూపాక కుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## విశ్వ ప్రగామి ట్రస్ట్ కేంద్రాల ప్రారంభం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 10 :** ది రాజేష్ ఫౌండేషన్ , విశ్వ ప్రగామి ట్రస్ట్ ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లాలో 33 కేంద్రాలను ప్రారంభించి నట్లు సంస్థ ప్రతినిధి రాజా చంద్ర తెలిపారు.సంస్థ ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా చదువు నేర్చుకోవడానికి కావల్సిన పరికరాలు బోర్డు, పలకలు, లైట్స్, ఆరోగ్యానికి ప్రాణవాయువును ఇచ్చే మొక్కలు,పుస్తకాలు ట్రస్ట్ సహకారంతో పంపిణీ చేసినట్లు తెలిపారు.ఎల్లారెడ్డి పేటలోని ది రాజేష్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు విశ్వ ప్రగమీ ట్రస్ట్ సేవలను కొనియాడారు.ఈ సామాజిక సేవ సంస్థ ద్వారా 33 గ్రామాలలో వయోజన విద్యా అభివృధి జరుగుతుందనీ, నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ట్రస్ట్ సేవల ద్వారా సామాజిక, ఆర్థిక, ఆరోగ్య, ఉద్యోగ రంగాల్లో నిరుపేదలు అభివృద్ధి చెందుతారు అని సంస్థ ప్రతినిధి రాజచంద్ర అన్నారు.



# ఓటు చోరీపై విస్తృతంగా ప్రచారం చేయండి

**-వీణవంకలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రణవ్.. ప్రారంభించారు**

**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 10 :** ఓటు చోరీపై విస్తృతంగా ప్రచారం చేయండి. అని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ అన్నారు.శుక్రవారం వీణవంకలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రణవ్.. ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలకు మరింత సేవలతో పాటు,పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.




ప్రజాస్వామ్య వ్యవస్థకి మూల కారణమైన ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం హరిస్తుందని,దీనిపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పోటీ చేస్తున్నారని,ఆ పోరాటానికి హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ముందు వరసలో ఉంటుందని వొడితల ప్రణవ్ అన్నారు. వీణవంకలో మొదలు పెట్టామని అన్నారు.ఈ మేరకు డిక్లరేషన్ ఫాం పై ప్రణవ్ సంతకం చేసి డీసీసీ కార్యాలయానికి పంపారు.అదే విధంగా బూత్ స్థాయి నుండి గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేసి పంపాలని దీన్ని ఐదు రోజుల్లో పూర్తి చేయాలని కోరారు.ప్రజల్లో ఓటు చోరీపై విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు మండల పరిధిలోని మల్లన్నపల్లి,ఘన్ముక్ల గ్రామాల నుండి పెద్ద ఎత్తున బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలను దోచుకున్నోళ్లే ధోకా కార్డు రిలీజీ చేయడం విడ్డూరం

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 10 :** ప్రజలకు అమలు కానీ హామీలిచ్చి ప్రజలను మోసం చేసి 10 ఏండ్లు ప్రజలను దూసుకున్నోళ్లే డొక్కబాజి కార్డు రిలీజ్ చేయడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రవీణ్ పేర్కొన్నారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసి బీఆర్ఎస్ ధోకా బాజీ కార్డులను కాంగ్రెస్ పార్టీ నాయకులు రిలీజ్ చేశారు.బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ కేటీఆర్ ప్రభుత్వమని ఫామ్ హౌజ్‌లు కట్టుకొని పడుకున్నారే తప్పా ప్రజలకు ఏం జేయ్యలేదన్నారు.సిరిసిల్లను వేదికగా చేసుకొని తెలంగాణ వ్యాప్తంగా అవినీతికి ఆజ్యం పోసింది కేటీఆర్ అని వారు వారు దుయ్యబట్టారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలనా సాగిస్తుంటే బిఆర్ ఎసోళ్ళకు బిజెపోళ్ళకు కండ్లు మండుతున్నాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతల ఇప్పటికైనా అసత్యపు ఆరోపణలు మానుకోవాలన్నారు.తంగళ్లపల్లి మండల కేంద్రంలో ప్రెస్ మీట్ పెట్టి బీఆర్ఎస్ ధోక బాజీ కార్డు రిలీజ్ చేసిన కాంగ్రెస్ పార్టీ లీడర్లు గత మీ పాలనలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకోడానికే అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజల్లోకి వెళ్తే ప్రజల చిత్కారం తప్పదనే..తప్పుడు ప్రచారానికి తేర లేపింది బిఆర్ఎస్ బిజెపి పార్టీల పనేనన్నారు.పది సంవత్సరాల మీ పాలనలో అమలకు నోచుకోని హామీలచ్చి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని వారు ఆరోపించారు . ప్రజలను ఆరిగోస పెట్టి ఇబ్బందులకు గురి చేసింది మీరు కాదా?ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తుంటే గులాబీ నేతల కండ్లు మండుతున్నాయన్నారు,హామీ ఇచ్చిన




ప్రకారం..ఆరు గ్యారంటీలలో నాలుగు హామీలను అమలు చేరడం జరిగింది రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగాలేకున్నా సంక్షేమం ఒకవైపు అభివృద్ధి మరోవైపు కొనసాగిస్తున్నారన్నారు,సిరిసిల్ల, వేములవాడ గులాబీ నాయకల దోపిడీ అందరికి తెలుసునని బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో పని చేస్తుంటే బీ ఆర్ ఎస్ నేతల కండ్లు మండుతున్నాయన్నారు మీ ప్రభుత్వ హయాంలో మీరు బీసిలకు ఏం చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు,ఫామ్ హౌజ్ లో పడుకోడానికి తప్ప పరిపాలన చేతగాని దద్దమ్మలు మీరు ,,,,మీరా,,,, మమ్మల్ని విమర్శించేది అని ఆయన ప్రశ్నించారు,గుట్టలకు,పుట్టాలకు రైతుబంధు ఇచ్చి కోట్లు కోళ్లగొట్టది నిజం కాదా అని అన్నారు,3 వేల కోట్ల విలువైన ఇసుకను సిరిసిల్ల నుండి తరలించి కోట్లుకు కోట్లు పడుకోలేత్తారని అటువంటి మీరు ధోకా బాజీ కార్డులు రిలీజ్ చేయడం సిగ్గుచేటుగా ఉందన్నారు,కార్డు పట్టుకొని రండి చర్చకు సిద్ధం.కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలిగ్రామాల్లో బీ ఆర్ ఎస్ లీడర్ల అవినీతి కార్డులను రిలీజ్ చేసి ఎన్నికలకు ప్రజల్లోకి పోతామన్నారు. విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాక్ ఇన్ విలేజ్" అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించిన పోలీసులు



**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 10 :** కరీంనగర్ జిల్లా సిపి ఆదేశాల మేరకు ఏసిపి హుజురాబాద్ మాధవి పర్యవేక్షణలో జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మి నారాయణ వీణవంక ఎస్సై తిరుపతి "మార్నింగ్ వాక్ ఇన్ విలేజ్" అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు.అందులో భాగంగా శుక్రవారం మండల్‌లోని హిమ్మత్ నగర్ గ్రామాన్ని సందర్శించారు. సందర్శనలో సిసి కెమెరాల సైబర్ నేరాల యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.హిమ్మత్ నగర్ గ్రామస్తులు ఉత్సాహంగా స్పందించి , 6 సిసి కెమెరాల కోసం,దాదాపు 10,00,00/- అందించారు.కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 10 :** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన ఆకుల లక్షణ్ ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను మరియు బాపూజీ నగర్‌కు చెందిన కోటగిరి లక్ష్మయ్య ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. కమాన్‌పూర్ మండలంలోని నాగారం మాజీ సర్పంచ్ భర్త ఇటవేన కొమురయ్య ప్రమాదంలో కాలు ఫ్యాక్చర్ కాగా వారినీ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట టిఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్,యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ జాబు,గుర్రం లక్ష్మి మల్లు,నీలం శ్రీనివాస్,జాబు సతీష్ పోల్ దాసరికుమార్,రాచకొండ రవి తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులు ఆర్థికంగా రాజకీయంగా రాణించాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్,అక్టోబర్ 10 :** మున్నూరు కాపులు ఆర్థికంగా రాజకీయంగా రాణించాలి అని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమీరి శెట్టి రామస్వామి నాయకులు జడల సురేందర్ పటేల్ అన్నారు.కమాన్ పూర్ మండల కేంద్రంలోని బాపూజీ నగర్ లో శుక్రవారం మున్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలి సభ్యత్వాన్ని టెక్కం కుమార్ కు ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమీర్ శెట్టి రామస్వామీ, జిల్లా నాయకులు జడల సురేందర్ లు అందజేశారు. ఈ సందర్భంగా పెద్దపెల్లి జిల్లాలో మున్నూరు కాపు సంఘం సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో అన్ని గ్రామాల్లో మున్నూరు కాపు సంఘం సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో కుల బాంధవులందరూ తమ పేర్లను నమోదు చేసుకొని సభ్యత్వాన్ని పొందాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ శాతం మున్నూరు కాపులు పోటీ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమీర్ శెట్టి రామస్వామి, జడల సురేందర్, టెక్కం కుమార్, కటకం రవీందర్,కటకం నారాయణ,గుమ్మడి శ్రీనివాస్,బోనాల సత్యనారాయణ, దండే కనక రత్నం,ఆకుల సత్యం,గుమ్మడి వెంకన్న, చిందం తిరుపతి,గోపాల కొమురయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే గేటు మరమ్మతులతో ఇబ్బంది పడుతున్న ప్రజలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్,అక్టోబర్ 10 :** రైల్వే గేట్ మరమ్మతులతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రామగుండం పెద్దపల్లి మధ్యగల పాలకుర్తి మండలం కన్నాల గ్రామం వద్ద గల రైల్వే గేటుకు కాంట్రాక్టర్ మరమ్మతులను ప్రారంభించారు. గత మూడు రోజులుగా కొనసాగుతున్న ఈ మరమ్మతుల్ పనులు ఈనెల 13 వరకు నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. కన్నాలకే కాకుండా మరో 20 గ్రామాల ప్రజల కు ఈ గేటు సౌకర్యం కలదు. ప్రస్తుతం గేటు మరమ్మతులు ఉండడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ గేటు మరమ్మతుల వల్ల ప్రజలు గోదావరిఖని ఎన్టిపిసి నుండి 15 కిలోమీటర్లు తిరిగి రావడం జరుగుతుందని ప్రజలు వాపోతున్నారు. దీంతో కాంగ్రెస్ నాయకులు అరికాల సతీష్ తొగరి తిరుపతి ప్రజల సౌకర్యార్థం తమ సొంత ఖర్చులతో అందుగులపల్లి గేటు రోడ్డు నుండి కన్నాల వరకు రోడ్డుకు మరమ్మతుల పనులు ప్రారంభించి పూర్తి చేయించారు. దీంతో ప్రజలు వీరికి ధన్యవాదాలు తెలిపారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 10 :** కమాన్‌పూర్ మండలంలోని రొంపి గుంట మరియు కమాన్‌పూర్ సబ్‌స్టేషన్లలో శనివారం విద్యుత్ కు అంతరాయం ఏర్పడు తుందని ఏఈ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్లలో మరమ్మతుల దృశ్య ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడు తుందని తెలిపారు.దీంతో మండల కేంద్రంతో పాటు జూలపల్లి గుండారం పేరా పల్లి రొంపి కుంట నాగారం పెంచికలపేట సిద్ధిపల్లె గొల్లపల్లి గ్రామాల్లో విద్యుత్‌కు అంతరాయం అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

# బీసీలను దగా చేసిన మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వం

## -అంబేద్కర్ విగ్రహం ముందు బిజెపి నాయకుల రాస్తారోకో



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్,అక్టోబర్ 10 :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పిస్తామంటూ ప్రగల్బాల్ పలికిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దగా చేసిందని ఇలాంటి మోసపూరిత కాంగ్రెస్ పార్టీని బీసీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పెద్దపెల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ తీవ్రంగా ఆరోపించారు.పెద్దపల్లి - మంథని ప్రధాన రహదారిపై కమాన్ పూర్ క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా - రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లని 9 జీవో ను జారీ చేసి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు మోసపూరిత హామీలను ఇచ్చి నట్టేట ముంచిందన్నారు. బీసీ లకు 42% రిజర్వేషన్ పై కోర్టు "స్టే " ఇవ్వడం నూటికి నూరు వాళ్ళు ఇది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే కారణమన్నారు.ఇందుకు పూర్తి బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు. ఆచరణ సాధ్యం కానీ హామీలను ఎన్నికలకు ముందు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారం చేజిక్కాకా దాటవేత ధోరణితో వివరిస్తుందని ఆరోపించారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఏ ఎన్నికలు జరిగినా కర్రు కాల్చి వాత పెడతారని హెచ్చరించారు.బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గ అధ్యక్షులు తోట రాజకుమార్ ఆధ్వర్యం లో జరిగినకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్,బీసీ నాయకులురాచకొండ రవి, ఆకుల గట్టయ్య,కొండ వెంకటేష్,పల్లె నారాయణ,పూలు దాసరిసాయికు మార్ ,జాబు సతీష్, చిందం తిరుపతి, పెండ్లి నారాయణ,ఇజ్జగిరి సాకేత్, బొల్లపెల్లి శంకర్‌గౌడ్,గసిగంటి అజయ్, ఎలా బోయిన రామ్మూర్తి, చొప్పరి శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో**

బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కమాన్పూర్ మండలాధ్యక్షుడు కొయ్యడ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ 42% ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైనందున నల్ల బ్యాడ్జీలు ధరించి రాస్తారోకో మరియు నిరసన తెలపడం జరిగింది ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి తెలంగాణ లో బీసీలకు స్థానిక సంస్థల ఎలక్షన్ లో 42% రిజర్వేషన్ అని కోర్టులో నిలబడని జీవో జారీ చేసి బీసీ కులాలను మోసం చేయడమే కాకుండా బీసీలను అవమానించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమంలో భాగంగా కమాన్ పూర్ అంబేద్కర్ చౌక్ లో రాస్తారోకో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము సీనియర్ నాయకులు దండే లక్ష్మీనారాయణ మట్ట శంకర్ బొంపల్లి మొండయ్య ఇరువురాల పోశం జంగాపల్లి అజయ్ మల్లారపారుణ్ కుమార్ బర్ల సదానందం పంతగాని విశ్వతేజ పెద్దపెల్లి శ్యాంసుందర్ పిల్లి చంద్రయ్య భానుచందర్ గుర్రాల సతీష్ గట్టు శ్రీనివాస్ భీమయ్య పిడుగు రమేష్ పాల్గొన్నారు.

# ఈటెల ప్రెస్ మీట్‌కు.. "గంగాడి" డుమ్మా



**కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్ :** హుజరాబాద్ నియోజకవర్గం లో శుక్రవారం జరిగిన మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పర్యటనకు, ప్రెస్ మీట్ కు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డుమ్మా కొట్టారు. గతంలోనూ పలుసార్లు ఈటెల ఇక్కడ పర్యటించినప్పుడు గంగాడి కనీసం ఈటలను పలకరించలేదు. బిజెపిలో జాతీయ కార్యవర్గ సభ్యునిగా, ఎంపీగా ఈటల ఉన్నప్పటికీ గంగాడి హాజరు కాకపోవడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. కావాలని గంగాడి ఈటెల కార్యక్రమానికి డుమ్మా కొట్టినట్టు తెలుస్తోంది. హుజురాబాద్ నియోజకవర్గం లో సీనియర్ నేతలు అంతా బండి సంజయ్ వర్గంలో ఉండగా.. ఈటెల%శీ% గులాబీ పార్టీ నుండి చేరిన అనుచరులంతా ఈటల వర్గంలో ఉన్నారు. అయితే రెండు వర్గాలకు మధ్య విభేదాలు ఉన్నాయన్నది సుస్పష్టం. అయితే రెండు వర్గాలను సమన్వయం చేయాల్సిన గంగాడి.. తనది బండి సంజయ్ వర్గం అని బహిరంగంగానే చెబుతున్నాడని విమర్శలు పార్టీ శ్రేణుల నుండి వినవస్తున్నాయి. బండి ఈటెల వర్గాల మధ్య అగ్నికి ఆజ్యం పోసిందే గంగాడి అని కూడా కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. గంగాడి పూర్తి ఏకపక్షంగా వ్యవహరిస్తూ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నాడని, అతనిపై చర్యలు తీసుకుంటేనే ఈ వ్యవహార మంతా సమసిపోతుందని పలువురి అభిప్రాయంగా తెలుస్తోంది.గతంలో ఉప ఎన్నికల సమయంలో ఈటెల వద్ద పనిచేసి ఆయనకు నమ్మకంగా ఉన్నట్లు నటించి..తన వ్యవహారాలు చక్కదిద్దుకొని.. వ్యక్తిగత లబ్ధి పొందిన గంగాడి నేడు కనీసం ఈటల ముఖాన్ని కూడా చూడడానికి ఇష్టపడడం లేదంటే ఆయన వైఖరిని అర్థం చేసుకోవచ్చని పలువురు చెప్తున్నారు.

**ఈటెల వ్యాఖ్యలతో డిఫెన్స్ లో బండి వర్గం**

హుజురాబాద్ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు తానే ఇస్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటెల ప్రకటించడంతో బండి సంజయ్ వర్గం డిఫెన్స్‌లో పడింది.ఈటెల ఉద్దేశ పూర్వకంగానే బండి సంజయ్ వర్గాన్ని డిఫెన్స్ లో పడేసేందుకు, అలాగే తన వర్గంలో భరోసా నింపేందుకు ఈ వ్యాఖ్యలు చేసినట్టు తెలుస్తోంది. ఈటలకు అధిష్టానం నుండి మద్దతు ఉందని అందుకే ఆయన మరోసారి హుజురాబాద్‌కు వచ్చారని, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడినుండే ఆయన గాని ఆయన కుటుంబ సభ్యులు గానీ పోటీ చేస్తారని ఈటెల అనుచరులు చెప్తున్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో టికెట్లు తానే ఇస్తానని, 25 ఏళ్లుగా ఎంతో మందిని గతంలో గెలిపించాలని, ప్రజలకు అండగా ఉంటానని, ప్రజల కన్నీరు తుడుస్తానని ఈటెల ప్రకటించడం ఆయన వర్గంలో జోష్ నింపడం తో పాటు రాజకీయ వర్గాల్లో సర్వత్ర చర్చనీయాంశం అయింది. నిజంగానే ఈటెల హుజురాబాద్ టికెట్లు ఇస్తే తమ పరిస్థితి ఏమిటని బండి సంజయ్ వర్గం నేతలు చర్చించుకోవడం కనిపించింది.

# మల్లికార్జున ఖర్గేను పరామర్శించిన మంత్రి వివేక్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 10 :** తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేని పరామర్శించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి,యువత ఉపాధి అవకాశాలపై వివిధ అంశాలపై చర్చించారు.మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ యువత దేశవ్యాప్తంగా మాత్రమే కాక అంతర్జాతీయ స్థాయిలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకొని యువతకు అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫెడరల్ ఎంప్లాయ్మెంట్ ఏజెన్సీ (బి ఏ), గోథే జెంట్రమ్ హైదరాబాద్ మరియు జర్మనీ ప్రముఖ కంపెనీల భాగస్వామ్యంతో 'టామ్కామ్' ప్రాజెక్ట్‌ను విజయవంతంగా ముందుకు తీసుకెళు_న్నట్లు వివరించారు. "అస్బిల్డింగ్ ప్రోగ్రామ్" కింద టెక్నికల్ ట్రేడ్స్, లాజిస్టిక్స్, కన్స్ట్రక్షన్ వంటి రంగాల్లో అత్యుత్తమ శిక్షణ అందిస్తున్నామని చెప్పారు.అలాగే, 'ట్రిపుల్ విన్' ప్రాజెక్ట్ కింద జర్మనీ సహకారంతో అర్హత కలిగిన తెలంగాణ నర్సులకు ఉచితంగా జర్మన్ భాషా శిక్షణ అందించి, జర్మనీలో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.'బ్రిడ్జింగ్ బార్డర్స్' ప్రోగ్రామ్ ద్వారా నర్సింగ్ విద్యార్థులకు డిగ్రీతో పాటు జర్మన్ భాషలోశిక్షణ అందజేస్తున్నామన్నారు.ఈ పైలెట్ ప్రాజెక్ట్‌ను నిమ్స్ మరియు టీఎస్‌ఆర్టీసీ నర్సింగ్ కాలేజీలలో విజయవంతంగా ప్రారంభించామని మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు.

# దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన ఈటల



**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 10 :** కరీంనగర్ జిల్లా వీణవంక మండల పరిధిలోని కోర్కల్ గ్రామంలో ఎల్లమ్మ తల్లి, పెద్దమ్మ తల్లి దేవాలయలలో అమ్మవారిని దర్శించుకొని ఎంపీ ఈటల రాజేందర్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.వీరి వెంట గౌడ సంఘం,పెద్దమ్మ తల్లి దేవాలయం నాయకులు తదితరులున్నారు.

# కోల్ ఇండియా స్థాయిలో పోటీలలో రాణించాలి

## -ఆర్జీ-3 ఎస్వోటుజిఎం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 10 :** కోల్ ఇండియా స్థాయిలో పోటీలలో రాణించాలని రామగుండం-3 ఏరియా ఎస్వోటుజిఎం ఎం.రామ్మోహన్ అన్నారు.రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఆర్.జి-3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి కబడ్డీ, బాల్ బ్యాట్మెంటన్ పోటీలను నిర్వహించారు.ఇట్టి పోటీలను రామగుండం-3 ఏరియా ఎస్వోటుజీఎం ఎం.రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన రీజియన్ పేరు నిలబెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, బెల్లం శ్రీనివాస్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేత




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (10) :** పుట్టినరోజు వేడుకలు ఆడంబరంగా జరుపుకునే రోజుల్లో పిల్లలకు మంచి లక్షణాలను, సమాజాభివృద్ధి ,తదితర అంశాలపై ఆదర్శంగా నిలిచే భిన్న అభిప్రాయాలను తెలియజేయాలనే లక్షం తో శుక్రవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో న్యూవిసన్ కాన్వెంట్ స్కూల్ కరస్పాండెంట్ గుమ్మల తిరుపతి కుమార్తె గుమ్మల రోషిణి పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో ప్రతినిత్యం పారిశుద్ధ్య పనులు నిర్వహించే మహిళ కార్మికులు అబ్బ బాగ్య,అలకుంట గంగు లను నూతన వస్త్రాలతో సన్మానించి చిరలను అందజేశారు. కరస్పాండెంట్ ను పలువురు అభినందించారు.

# కరీంనగర్ జిల్లాలో టీఆర్పీ పార్టీ రాష్ట్ర బంద్ విజయవంతం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ అక్టోబర్ 10 :** కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బిసి రిజర్వేషన్స్ 42% అమలు చెస్తా అన్న విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పురితంగా వ్యవరించిందని, దానికి నిరసనగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారి పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా టీఆర్పీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కరీంనగర్ గీత భవన్ చౌరస్తా మరియు అలుగునూర్ చౌరస్తాలో నిరసన తెలిపి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.అనంతరం బంద్ విజయ వంతం చేయాలని రోడ్ల పైన బైఠాయించి ధర్నాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టి రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బిసిలపై కపట ప్రేమ చూపిస్తుందని మరోసారి నిరుపన అయినది, తెలంగాణలో స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42% రిజర్వేషన్స్ కల్పిస్తామని కాంగ్రెస్ పార్టి ఎన్నికల సమయంలో కామరెడ్డి డిక్లరేషన్ ప్రకటించి బలహీన జియో నెంబర్ 9 ద్వారా బిసిలకు నోటి కాడ బువ్వ పెట్టినట్టు రేవంత్ రెడ్డి నటించి పెట్టిన బువ్వను తినే సమయంలో మరో రెడ్డితో కోర్టుల్లో కేసులు వేయించి గుంజుకున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ ఈ మూడు పార్టీలు అధిపత్యవర్గ పార్టిలే అని తెలంగాణ రాజ్యాధికార పార్టితోనే బిసిలకు న్యాయం జరుగుతుందని చెప్పుకొచ్చారు.తెలంగాణ రాజ్యాధికార పార్టి బిసి ఎస్సి,ఎస్టి,మైనర్టి అగ్రవర్ణ పేదలను కలుపుని అధికారంలోకి వస్తాం అని తెలంగాణలో బిసి ముఖ్య మంత్రిని చేసుకుంటామని అన్నారు. బీసీల ద్రోహి రేవంత్ రెడ్డి బీసీల ఓట్లతో గద్దెనెక్కి తెలంగాణలో బీసీ ప్రజల పట్ల వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. బహుజనులవాట 96% ఉందని, 4% మాత్రమే అగ్రవర్ణాలదని తెలుకొని రాజకీయాల్లో ఉండాలని తెలిపారు. బీసీ రాజ్యాధికారం సాదించేవారకు బీసీ ముఖ్యమంత్రిని చేసుకునే వరకు తీన్మార్ మల్లన్న గారి నాయకత్వంలో బీసీ రాజ్యాధికార పార్టీ పనిచేస్తుందని అన్నారు. బీసీలకు సరైన న్యాయం చేయని బీసీల ద్రోహి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని అఖిల్ పాషా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఆర్పీ నాయకులు భుత్కూరి మధు, శివరాత్రి మోహన్, బుర్ర అశోక్, దురుశెట్టి చెందు,నేరేళ్ళ శ్రీకాంత్, సిరిసిల్ల అంజయ్య,గుండ సాయి, మంథని శ్రీకాంత్,అరుణ్,బుర్ర మల్లేశం, వెంకటేష్, చామన పెల్లి లక్ష్మీ, శంకరా చారి, జింక లావణ్య, ఎగుర్ల రమేష్, సులేమన్, జడగల శ్రీనివాస్, మాచర్ల అక్షయ్ తదితరులు పాల్గోన్నారు.

# చిగురుమామిడి ఎంపీడీవో బి.మధుసూదన్‌కు షోకాజ్ నోటీసు

**-మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ ఆదేశం**

**-వివరణ ఇవ్వకపోతే చర్యలకు సిద్ధం**

**- కలెక్టర్ హెచ్చరించినా, స్థానిక మంత్రి ప్రయత్నించినా అధికారి తీరు మారలే**

**- ఇప్పటికైనా ఆ అధికారి బదిలీ అయ్యేనా..?**



**చురకలు విలేఖరి చిగురుమామిడి అక్టోబర్ 10 :** గ్రామపంచాయతీ ఎన్నికల వార్డు రిజర్వేషన్లలో తప్పిదాలు చేసినందుకు చిగురుమామిడి మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో బి. మధుసూదన్‌కు జిల్లా ప్రజా పరిషత్ కరీంనగర్ అధికారులు షోకాజ్ నోటీసు జారీ చేశారు. జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయం విడుదల చేసిన ఆదేశాల ప్రకారం, 3వ వార్డు చిగురుమామిడి గ్రామం 14వ వార్డు రెకొండ గ్రామం రిజర్వేషన్ వివరాలను తప్పుగా నమోదు చేయడంతో పాటు, గెజిట్ ప్రచురణ తర్వాత కూడా పొరపాట్లు సరిచేయడంలో నిర్లక్ష్యం వహించారని నోటీసులో పేర్కొన్నారు.పత్రంలో, గవర్నమెంట్ ఆదేశాల ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు వెనుకబడిన వర్గాలకు ఇవ్వాలని ఉన్నప్పటికీ, ఆయన తప్పుగా UR-Women, UR-W/M లుగా రికార్డు చేసినట్లు వివరించారు. గతంలో పంచాయతీ సెక్రటరీలు ఆయనపై మానసిక వేధింపులు, దుర్భాషలు వాడుతున్నారంటూ ఫిర్యాదు చేసిన విషయాన్ని కూడా అధికారులు గమనించినట్లు వెల్లడించారు. జిల్లా ప్రజాపరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సంతకం చేసిన ఈ నోటీసులో, మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**కలెక్టర్ హెచ్చరించినా, స్థానిక మంత్రి ప్రయత్నించినా అధికారి తీరు మారాలే..**

మహిళా కార్యదర్శుల పై బెదిరింపులు, జీతం కట్ లు, తప్పుడు ప్రచారంతో విసిగిపోతున్నారంటూ ప్రజలు, ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేసారు. కలెక్టర్ హెచ్చరించినా, స్థానిక మంత్రి ప్రయత్నించినా అధికారి తీరు మారకపోవడం ఆందోళన కలిగించింది. సమస్యలు వినకపోవడం, కార్యాలయానికి హాజరు కాకపోవడం, మహిళా కార్యదర్శులను ఇబ్బందులు పెట్టడం, లంచాలు డిమాండ్ చేయడం, మీడియాను దగ్గర పెట్టుకొని తనకు అనుకూలంగా కార్యదర్శుల పై వ్యతిరేక వార్తలు రాపించి ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించేవాడు. ఆ వచ్చిన వార్త పెట్టి దీని పై వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసి మరుసటి రోజు కార్యదర్శులకు ఇస్తున్నాడు. మహిళా కార్యదర్శులను వేధిస్తున్నాడు అని గతంలో ఎంపిడివో పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఇప్పటికే హెచ్చరించినా ఫలితం లేకపోయింది. స్థానిక మంత్రి కూడా బదిలీకి ప్రయత్నించగా మరో నియోజకవర్గం "మాకు అలాంటి అధికారి వద్దు" అంటూ నిరాకరించింది. ఇప్పుడైనా ఈ అధికారి బదిలీ అయ్యేనా, ఆయన తీరు మారేన,వేచిచూడాలి.

# గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-రామగిరి లోని జాతీయ రహదారి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, అక్టోబర్ 10 :** మంచిర్యాల వరంగల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలో నిర్మాణం అవుతున్న మంచిర్యాల వరంగల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మంచిర్యాల- వరంగల్ గ్రీన్ ఫీల్డ్ 4 వరుసల జాతీయ రహదారి నిర్మాణం సంబంధించి మండలం పరిదిలోని ఆదివారం పేట, బేగంపేట గ్రామాలలో సి.ఎన్.జి వరకు పూర్తి కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మండలంలోని రెండు గ్రామాలలో రోడ్డు నిర్మాణంలో భాగంగా మట్టి నిర్మాణ పని ప్రారంభమైందని, దీనిని సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రామగిరి తహసిల్దార్ పర్నంద సుమన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొన్న కారు...

**-ఏడుగురికి తీవ్ర గాయాలు....ఇద్దరి పరిస్థితి విషమం..**



**చురకలు విలేకరి, కోరుట్ల, అక్టోబర్ 10 :** కోరుట్ల పట్టణంలోని డాగ్ బంగ్లా సర్వర్ నగర్ ప్రాంతానికి చెందిన ఏడుగురు యువకులు గురువారం రాత్రి షిఫ్ట్ డిజైర్ వాహనంలో కోరుట్ల పట్టణం నుండి మారుతి నగర్ ప్రాంతంలోని హెూటల్లో చాయ్ తాగడానికి వెళ్లగా, దురదృష్టవశాత్తు అక్కడ వాహనం చెట్టును ఢీకొనడంతో బండ్లో ఉన్న ఏడుగురికి గాయాలు అయ్యాయి. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని, గాయపడిన వారిని మెట్పల్లి ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుండి వారికిజగిత్యాల, కరీంనగర్ వివిధ ఆసుపత్రికి మెరుగైన చికిత్స నిమిత్తం తరలించారు. వాహనంలో కోరుట్ల పట్టణానికి చెందిన యువకులు అనేస్, ఫయాజ్, మౌలానా ఆమెర్, సైఫ్, సమీర్, ఫుర్దాన్, కైఫ్ లు ఉన్నారు. గాయపడిన వారిలో మౌలానా ఆమెర్, ఆవేస్ లకు తీవ్ర గాయాలయ్యాయని, వారిని మెరుగైన చికిత్స కు నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రి తరలించారు.

## ప్రాథమిక పాఠశాలకు దాతల చేయూత



**చురకలు, విలేఖరి, వెల్గటూర్,అక్టోబర్ 10 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని లయన్స్ క్లబ్ ఉమ్మడి జిల్లా గవర్నర్ శ్రీ సింహరాజు కోదండ రాములు,లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో 25వేల విలువగల వాటర్ ఫ్రిడ్జ్ ను శుక్రవారం పాఠ శాలకు విరాళంగా అందజేసి ఉదారత చాటుకున్నారు. అలాగే గడ్డం నందిరెడ్డి,గూడ రాంరెడ్డి, జీరెడ్డి మహేందర్ రెడ్డీలుస్కూల్ విద్యార్థులకు టీ షర్ట్స్అందజేశా రు.పాఠశాల అభివృద్ధితోపాటు, విద్యార్థుల అభ్యున్నతికి చేయూత నందించిన దాతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు,దాశెట్టి రవీందర్ రెడ్డీ, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిసముద్రాలహరికృష్ణ తదితర గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## భూ సేకరణ సమస్యలు త్వరితగతన పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 10 :** కరీంనగర్ జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 563 నిర్మాణం కోసం భూసేకరణ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రెవిన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించారు.భారత జాతీయ రహదారి సంస్థ, వరంగల్ ప్రాజెక్ట్ సంచాలకులు భరద్వాజ్, రెవిన్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్, రమేష్ బాబుతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమావేశం నిర్వహించారు. భూసేకరణకు సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలను గురించి చర్చించారు. ఈ సందర్భంగా పిడి భరద్వాజ్ పలు విషయాలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా భూసేకరణలో ఉన్న సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించాలని, భారత జాతీయ రహదారి సంస్థకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ, నేషనల్ హైవే అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ రేసులో అనూష అనురాగ్?

**-అనురాగ్ ఇంటికి వెళ్లిన ఎంపీ ఈటల**
**-అక్కడే ప్రెస్మీట్, లంచ్**
**-రాజకీయ వర్గాల్లో జోరుగా ఊహాగానాలు**



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

మల్కాజిగిరి ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు,మాజీ మంత్రి ఈటల రాజేందర్ శుక్రవారం హుజురాబాద్ లో పర్యటించారు. అయన నేరుగా బీజేపీ యువనేత దామెర అనురాగ్ ఇంటికి వెళ్లారు. ఆయనకు అనూష – అనురాగ్ దంపతులు ఘన స్వాగతం పలికారు. అక్కడే తమ ఇంటికి వచ్చిన ఈటలను వారు ఘనంగా సన్మానించారు. అనంతరం ఈటల ప్రెస్మీట్ తో పాటు లంచ్ చేసారు. ఈటల.. అనురాగ్ ఇంటికి వెళ్లడంపై ఊహాగానాలు జోరందుకున్నాయి.అనురాగ్ బీజేపీ పట్టణ యూత్ అధ్యక్షునిగా పనిచేసాడు. అలాగే ఉపఎన్నికలో ఈటల గెలుపు కోసం కృషి చేసాడు.అనురాగ్ పుట్టి పెరిగింది,స్వగ్రామం హుజురాబాదే. అయన తండ్రి దివంగత దామెర రవీందర్ రావుకు మంచి పేరుండేది. అనురాగ్ తాత నరహరి భూస్వామిగా ఉండేవారు. వారికి హుజురాబాద్ చుట్టుపక్కల చాలా భూములుండేవి. ప్రస్తుతం ప్రధాన రహదారుల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులు కూడా ఒకప్పటి వారి భూములేనని అందరూ చెప్తుంటారు.అయితే మున్సిపల్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఈటల ప్రత్యేకంగా అనురాగ్ ఇంటికి వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది. మున్సిపల్ చైర్మన్ పీఠం జనరల్ అయితే అనురాగ్, జనరల్ మహిళా అయితే అతని భార్య అనూష పోటీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అనురాగ్ కు పట్టణంలో అన్ని వర్గాల్లో గుర్తింపు పరిచయాలు ఉన్నాయి. అలాగే అతని సతీమణి అనూష కూడా ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్,విద్యావంతురాలు, సోషల్ అవేర్నెస్ ఉన్న గృహిణిగా గుర్తింపు ఉంది.అందరితో కలుపుగోలుగా ఉంటూ.. చొచ్చుకుపోయే తత్వం ఉన్నట్లు తెలుస్తోంది. రిజర్వేషన్ అనుకూలిస్తే..చైర్మన్ రేసులో నిలవాలని అనురాగ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో ఏ పార్టీ గెలుస్తుందన్నదానిపై సందిగ్దత ఉంది. నిజానికి హుజురాబాద్ మున్సిపాలిటీపై మూడు ప్రధాన పార్టీలు దృష్టిపెట్టాయి. హుజురాబాద్ లో మొత్తం 30 కౌన్సిలర్ స్థానాలున్నాయి.ఐతే.. మూడు పార్టీలు సమానంగా సీట్లు గెలిచి, ఇండిపెండెంట్లు కూడా ఒకరో రెండో మూడో గెలిచిన పక్షంలో ఇండిపెండెంట్లు కీలక భూమిక పోషించే అవకాశం ఉంది. అలాగే హంగ్ కూడా ఏర్పడే అవకాశాలు లేకపోలేదు.అలాగే కాంగ్రెస్, బిఆర్ఎస్లకు మెజారిటీ సీట్లు రాని పక్షంలో బీజేపీ చక్రం తిప్పే అవకాశం ఉంది.గత ఎన్నికల్లో బీజేపీ తరుపున నల్ల సుమన్, పైళ్ల వెంకట్ రెడ్డి,మాసాడి ముత్యం రావు,గనిశెట్టి ఉమామహేష్ గెలుపొందారు.నిజానికి గత మున్సిపల్ ఎన్నికల సమయంలో బీజేపీ నామ మాత్రంగానే ఉండేది.ఆ సమయంలో ఈటల బిఆర్ఎస్లోనే ఉన్నారు.కానీ ఈటల బీజేపీలో చేరడంతోపాటు స్థానికంగా కూడా బీజేపీ క్యాడర్ను బలాన్ని పెంచుకుంది.దీంతో పోయినా సరికంటే..ఎక్కువ అంటే..పది సీట్లకు పైగానే బీజేపీ గెలుచుకునే అవకాశం ఉందని ఆ పార్టీ నాయకులు బల్లగుద్ది మరీ చెప్తున్నారు.ఏదిఏమైనా హుజురాబాద్ మున్సిపాలిటీ పై బీజేపీ గురిపెట్టడం, ఈటల తాజాగా అనూష అనురాగ్ ఇంటిలో ప్రెస్ మీట్ తో పాటు లంచ్ కు హాజరుకావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అయింది.

## యూసుఫ్‌నగర్ గ్రామంలో ప్రధాన రహదారి పనుల ప్రారంభం



**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్ 10 :** కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ప్రత్యేక చొరవతో యూసుఫ్‌నగర్ గ్రామంలో ప్రధాన రహదారి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.రెండేళ్ల క్రితం నిధులు మంజూరైనప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యపై పలుమార్లు స్థానిక నాయకులు నర్సింగ్‌రావుకి విన్నవించగా ఆయన స్పందించి కాంట్రాక్టర్ రమణారావుతో మాట్లాడి పనులు చేయడానికి ఒప్పించారు.గత ప్రభుత్వం బిల్లులు విడుదల చేయకపోవడంతో కాంట్రాక్టర్ ఆసక్తి చూపకపోయినప్పటికీ నర్సింగరావు హామీ ఇవ్వడంతో చివరికి పనులు ప్రారంభమయ్యాయి.ఈ పనులు కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజల సమక్షంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ళ ప్రియాంక, నాయకులు రాకేష్ రెడ్డి, నారాయణ, రాజేందర్, గంగరాజము, రమేష్ రాజం, ఆనంద్, తుక్కయ్య, అంజయ్య, రవి, సురేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టీవీవీపీ వైద్య ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వాలి

**-జీతాల చెల్లింపులో ఆలస్యం పట్ల ఉద్యోగుల నిరసన**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్ 10 :** రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ వైద్య విధాన పరిషత్తు (టీవీవీపీ) పరిధిలోని ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి సకాలంలో జీతాలు చెల్లించాలని కోరుతూ కోరుట్ల ఏరియా ఆసుపత్రి ఉద్యోగులు శుక్రవారం విధులు ముగిసిన అనంతరం నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడిన వైద్య సిబ్బంది పేర్కొంటూ గత కొంతకాలంగా జీతాలు ఆలస్యంగా రావడం వల్ల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. బ్యాంకుల్లో హౌసింగ్ లోన్లు, వ్యక్తిగత రుణాలు తీసుకున్న ఉద్యోగులు సమయానికి చెల్లింపులు చేయలేకపోవడం వల్ల బ్యాంకుల నుండి ఒత్తిడి ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చెక్కులు బౌన్స్ అవడం, చికిత్స అవసరమున్న కుటుంబ సభ్యులకు సరైన సహాయం అందించలేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా (టీవీ వీపీ) విభాగంలోని వైద్యులు,సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది అందరికీ ప్రతీ నెలా 10వ తేదీకి కూడా జీతాలు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జీతాల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని,ఇకపై 010 ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలనే డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డా. సునీత రాణి,జూనియర్ అసిస్టెంట్లు రాజశేఖర్,నాచ్చయ్య,వైద్య సిబ్బంది సరళ,ప్రమీల,కవిత,శ్రీధర్,చారి,సురేందర్,చిరంజీవి,నగేష్ పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలి

**-టీ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల అక్టోబర్ 10 :** 35 నుంచి 40 ఏళ్ల పాటు ప్రభుత్వానికి సేవలో పని చేసి ఉద్యోగ విరమణ పొంది చివరి అంకంలోఉన్న పెన్షనర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.శుక్రవారం కోరుట్ల పట్టణములో డివిజన్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పబ్బా శివా నందం అధ్యక్షతన జరిగిన డివిజన్ స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై హరి అశోక్ కుమార్ మాట్లాడారు. తమ వినతి పైన రాష్ట్ర టీ జీ ఈ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ జిల్లా కు చెందిన 26 మంది పెన్షనర్లకు మెడికల్ బిల్లులు,తదితర బెనిఫిట్స్ మంజూరు చేయించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో కోరుట్ల పెన్షనర్ల అధ్యక్షులు పబ్బా శివా నందం, కార్యదర్శి జి.రాజ్ మోహన్, కోశాధికారి ఎన్. లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షులు ఎం. డి. సైఫోద్దిన్, చిలుక గంగారామ్, రాజయ్య, ప్రకాష్ రావు, చంద్రమౌళి, సాబితలి తదితరులు పాల్గొన్నారు.

## హైమాస్ట్ లైట్లు ప్రారంభించిన సుడా చైర్మన్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 10 :** బద్దిపల్లి ఇందిరమ్మ కాలనీ నుండి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే రోడ్డులో మరియు ఆలయం పైన సుడా నిధులు పది లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్విచ్ఆన్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక నాయకుల మరియు ప్రజల కోరిక మేరకు పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామనిసుడా నిధులతో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఇవే కాకుండా ఇతర నిధులతో కూడా పనులను వేగవంతం చేస్తూ ఒకవైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంజాల స్వామిగౌడ్,కోడూరి శ్రీనివాస్ గౌడ్ఉప్పు తిరుపతి,బత్తిని గణేష్,మునిగాల శ్రీనివాస్,భూపతి,తాండ్ర రాజు,సందీప్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కళల వల్లనే సాంస్కృతిక వికాసం జరుగుతుంది

**-జిల్లా విద్యాధికారి శ్రీరాం మొండయ్య**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 10 :** జిల్లా విద్యాశాఖ మరియు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక కళాభారతిలో 8,9 తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జానపద నృత్య పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాధికారి శ్రీరాం మొండయ్య మాట్లాడుతూ కళలు విద్యార్థుల్లోపల సృజనాత్మకతను, ఆలోచన శక్తిని విస్తరింపజేస్తాయని, కళలతోనే మానసిక వికాసము, సాంస్కృతిక వికాసం జరుగుతుందని వారు తెలిపారు. పాఠ్యాంశాలతో పాటు సహ పాఠ్య కార్యక్రమాలను పాఠశాలలో నిర్వహిస్తూ విద్యార్థుల్లో దాగిన సృజనాత్మకతను వెలికి తీయాల్సిన అవసరం ఉందని అందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని వారు పేర్కొన్నారు.విద్య అంటే కేవలం పాఠ్య పుస్తకాలు మాత్రమే కాదని సహ పాఠ్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ మనో ,వైజ్ఞానిక, సామాజిక వికాసం దిశగా అడుగులు వేయడం తద్వారా మనిషి ఆలోచన పరిధి విస్తృతపరచుకోవడం అనేది విద్య యొక్క అంతిమ లక్ష్యమని ఆ దిశగా ఉపాధ్యాయుల కృషి చేయాలని వారు తెలిపారు .సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ కర్ర అశోక్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని సహపాఠ్య కార్యక్రమాలలో పాల్గొంటూ వారిలో అంతర్లీనంగా దాగిన సృజనాత్మకతను మెరుగుపరచు కోవాలని, కళల ద్వారా మనసు సంతోషంతో ఉప్పొంగిపోతుందని దానిద్వారా ఒత్తిడి తగ్గి పాఠ్యాంశాలలో చురుగ్గా ఉంటారని పేర్కొన్నారు.జానపద నృత్య పోటీలకు ప్రతి మండలం నుండి ఆ మండలంలో గెలుపొందిన జట్టును జిల్లా స్థాయికి ఆహ్వానించడం జరిగిందని, జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం పొందిన జట్టును రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.ఈ జానపద నృత్య పోటీలకు ఏడు రకాలైన థీమ్స్ ఇచ్చామని, ఈ థీమ్స్ కు లోబడిన నృత్యాలను మాత్రమే పోటీలకు పరిగణించడం జరిగిందని ఈ థీమ్స్ లోబడే న్యాయ నిర్ణేతలు విజేతలను ప్రకటించడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి, కేవీస్ అనంతాచార్య తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా గాజుల రవీందర్, సంగెం రాధాకృష్ణ వ్యవహరించారు.

**విజేత జట్లు:**

మొదటి బహుమతి: టి.జి.ఎం.ఎస్ రామడుగు

రెండవ బహుమతి: యుపిఎస్ చర్లబూత్కూర్ కరీంనగర్ రూరల్

మూడవ బహుమతి: కేజీబీవీ వీణవంక.